## కవిత్వంలో నూతన ప్రక్రియకు శ్రీకారం సామెతలతో శతక పద్యాలు

కవిత్వంలో నూతన ప్రక్రియకు శ్రీకారం చుడుతూ సామెతలతో పద్యాలనేది ఎవరు చేపట్టని విధంగా తేలికైన పదాలతో 102 సామెతలతో చక్కటి పద్యాలను ఆటవెలదిలో రచయిత రాయడం అభినందనీ యమన్నారు




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి


శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు : 10




### పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో

# మాత్రమే చదివా! ఇప్పుడు చూసాను

### రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**సుందరీమణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరగడం సంతోషం**

**పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కలే కాదు.. గుర్తింపుకు చిహ్నం**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి)**

గతంలో పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గవర్నర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను - మిగతా12లో



## విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పుస్తకాలు పంపిణీ



- ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి
- జిల్లాస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయం
- కరపత్రం, ఫ్లెక్సీ ,వాయిస్ రికార్డు, టూ వీలర్స్ బైకులతో ఓపెన్ టాప్ జీప్ పై జిల్లా టాపర్స్ విద్యార్థుల ర్యాలీ ప్రదర్శన

## కార్పొరేట్ పాఠశాలల మోజు వీడండి సర్కార్ బడులను ఆదరించండి..!

- సర్కారు బడుల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, ఆధునిక సౌకర్యాలు
- ఉచిత విద్యతోపాటు పుస్తకాలు, యూనిఫామ్స్ ప్రభుత్వ బడులకే సొంతం

– ఎమ్మెల్యే బీఎల్ఆర్



# ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా వెంపటి ప్రాథమిక పాఠశాల





**తుంగతుర్తి, జూన్ 12,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల స్థాయి ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల ఎంపికయింది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామనసమ్మ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు,నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు, మంచి ఫలితాలు సాధిస్తు,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసి ప్రథమ స్థానంలో నిలిచినందున తుంగతుర్తి మండలంలో ఉత్తమ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా వెంపటి ప్రాథమిక పాఠశాల ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకట రామ నర్సమ్మ మాట్లాడుతూ... మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మాపై మరింత బాధ్యతను ఉంచినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ అవార్డురావడం చాలా సంతోషంగా ఉందని తమపై మరింతబాధ్యత పెంచిందని, పాఠశాల ఉపాధ్యాయ బృందం సమన్వయ,సమిష్టి కృషికి నిదర్శనమని, విద్యార్థుల తల్లిదండ్రులసహకారం,గ్రామ ప్రజల సహకారం, యువజన సంఘాల సహకారం,దాతల సహకారంతో.. ముందుకెళ్తున్నామని, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం అన్ని రకాల విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలను మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానన్నారు. ఈ పాఠశాలను విద్యార్థులు చదువులతోపాటు క్రీడా పోటీల్లో అన్ని సామర్థ్యాలను కలిగి క్రమశిక్షణతో మేలుకోలు నేర్చుకొని వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, నిమ్మన బోయిన నవీన, బండారు భవాని, జీడిఅనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోతు కృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ లో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పుస్తకాలు పంపిణీ








**ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి**

**జిల్లాస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయం**

**కరపత్రం, ఫ్లెక్సీ ,వాయిస్ రికార్డు, టూ వీలర్స్ బైకులతో ఓపెన్ టాప్ జీప్ పై జిల్లా టాపర్స్ విద్యార్థుల ర్యాలీ ప్రదర్శన**

**కోదాడ టౌన్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ యందు గురువారం నాడు 12/6/25 పాఠశాల పున ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం చేత అందించే ఉచిత పుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీ వంగవీటి రామారావు పాల్గొని మాట్లాడినారు, పూర్వ విద్యార్థిగా పాఠశాల విద్యాభివృద్ధికి గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేసి పాఠశాలను రాష్ట్రస్థాయిలో ది బెస్ట్ స్కూల్ గా నిలపాలని కోరారు. కోదాడ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్ర రావు మాట్లాడుతూ కోదాడ బాయ్స్ హై స్కూల్ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అనేక విద్యా సంబంధ కార్యక్రమాలు నిర్వహించడం జిల్లా స్థాయిలో ది బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాఠశాల ప్రారంభం రోజున నూతన అడ్మిషన్లు చేయడం జరిగింది. పాఠశాల విద్యాభివృద్ధిని ప్రగతిని జిల్లా స్థాయిలో నిలిపిన విద్యార్థులు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరంలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయుల అంకితభావంతో కృషి చేయాలని కోరారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ సీనియర్ ఉపాధ్యాయురాలు వి. మీనాక్షి పాఠశాలలో జరిగిన విద్యాసంబంధ కార్యక్రమాలు రిజల్ట్స్ ప్రత్యేక వసతులు సౌకర్యాలు గురించి తెలియ చెప్పడం జరిగింది. అనంతరం ఓపెన్ టాప్ జీప్ పై జిల్లాస్థాయి టాపర్స్ నిలిచిన విద్యార్థులు కరపత్రం ,ఫ్లెక్సీ , ఫ్లే కార్డ్స్ వాయిస్ రికార్డు, టూ వీలర్స్ బైకులతో పాఠశాల నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు ,రంగా థియేటర్ సెంటర్ మీదుగా భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించినారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**ఎమ్మెల్యేని కలిసి ఆశీస్సులు పొందిన చింతకుంట్ల వెంకన్న**

**తుంగతుర్తి, జూన్ 12,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంలో ఆయనను కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, కలకోట్ల మల్లేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పాల్వాయి నాగరాజు, తడకమల్ల పరశురాం తదితరులు శాలువాతో సన్మానించి వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా సరస్వతి విద్యాలయంలో అక్షరాభ్యాస కార్యక్రమం....



**ఆత్మకూర్ ఎం జూన్ 12. (ప్రజా జ్యోతి)** గురువారం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ఆత్మకూరు మండలం సరస్వతీ విద్యాలయం పాఠశాలలో వేదపండితులు కార్తీక్ శర్మ వారి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ తౌర్ర విష్ణు ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని క్రమశిక్షణ సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య వైస్ ప్రిన్సిపాల్ కొమిరిశెట్టి ఐలయ్య ఉపాధ్యాయులు చెరుకు విష్ణు యాసిన్ సుధాకర్ లలిత మహేశ్వరి సంతోష సంధ్య మాధవి కృష్ణవేణి గంగా లక్ష్మి ఉపేంద్ర అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**వలిగొండ జూన్12(ప్రజాజ్యోతి న్యూస్)** మండలంలోని ఆరూర్ సమీపంలోగల వేద్రశ్రీ వెంచర్ అనుకొని ఉన్న గుట్టల ప్రక్కన కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ భూమి నుండి మట్టిని తరలిస్తున్నారని, పెద్ద పెద్దగా లోతు గుంతలు చేయటం వాళ్ళ మూగ జీవాలు పశువులు ,మేకలు , గొర్రెలు మోపుకునే వారికి ఇబ్బంది పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూమికకు హద్దులు ఏర్పాటు చేయాలని ఆరూర్ గ్రామస్థులు కోరారు.

# సర్కారు బడులను బలోపేతం చేయడం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం






-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

ఎమ్మెల్సీ తో కలిసి పలు స్కూళ్లలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేత

**మిర్యాలగూడ, జూన్ 12,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). గురువారం ప్రారంభమవుతున్న 2025 విద్యా సంవత్సరం మొదటి రోజున ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ తో కలిసి మిర్యాలగూడ, వాడపల్లి,దామరచర్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం తర్వాత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, దానిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. గతంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ అందజేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి పాఠశాలలు ప్రారంభమైన రెండు మూడు నెలల వరకు అందజేసే వారు కాదని, అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేసవి సెలవుల్లోనే అన్ని పాఠశాలలకు పుస్తకాలు యూనిఫామ్స్ సరఫరా చేసి పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు అందజేసి మార్పునకు ముందడుగు వేశామని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని కోరారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలతో పాటు నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు, రైస్ మిల్లర్స్ సహకారంతోపాటు తన సొంత డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు బాలాజీ నాయక్, బాలు నాయక్, పట్టణ నూకల వేణుగోపాల్ రెడ్డి, బీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా సూచనలను తప్పకుండా పాటించా

మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని సూచించారు




**కోదాడ టౌన్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** పాఠశాల బస్సు డ్రైవర్లతో నిర్వహించిన సమావేశం మరియు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాలలో సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కోదాడ పరిధిలో 220 కి పైగా స్కూలు మరియు కాలేజీ బస్సులు ఉన్నాయి. అందులో ఇప్పటి వరకి 95 వాహన సామర్థ్య పరీక్షలు చేయించినారు, మిగిలిన బస్సులు కూడా తొందరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించగలరు. స్కూలు బస్సు డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి.స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించాలి. పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను ఆపాలి. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయకూడదు పిల్లలను గమ్య స్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలి. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి మరియు సెల్ఫోన్లు ఉపయోగించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోబడును. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. మరియు బస్సులో సీటు కెపాసిటీకి మించి స్కూల్ పిల్లలను ఎక్కించరాదు, ఎక్కించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడును. షేక్ జిలాని మోటార్ వాహన తనిఖీ అధికారి కోదాడజి

# ప్రతిపక్షలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు

: మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**ఆత్మకూర్ ఎం జూన్ 12 (ప్రజా జ్యోతి)** ఈతెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని ప్రభుత్వ మాజీ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి గురువారం ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ అంటేనే కెసిఆర్ కెసిఆర్ అంటేనే ఒక చరిత్ర అన్నారు ఆయన ఆనవాళ్లను చేరిపేస్తాను అని విర్రవీగుతున్న సీఎం రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో గంగ లో కలవడం ఖాయమని ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి ఇవ్వకుండా కేవలం సొంత పార్టీ



కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయడం సరికాదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## జులై 7న జరగబోవు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించాలి..



**నడిగూడెం, జూన్ 12, ప్రజా జ్యోతి:** ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మండల ఇన్చార్జ్ యలమర్తి రాము మాదిగ.... ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు మిట్టగనపుల మోసే మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నూక పొంగు గురవయ్య మాదిగ, ఈ కార్యక్రమంలో రాహుల్, నవీన్, విగ్నేష్, దినేష్, పవన్, అంజి, ఉపేందర్, కోటేష్, ప్రకాష్, సత్యనారాయణ, శ్రీను, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు...

## నారాయణగూడెం గ్రామంలో బడిబాట కార్యక్రమం

**మునగాల జూన్ 12 ( ప్రజా జ్యోతి):-** అంగన్వాడి ప్రభుత్వ పాఠశాల టీచర్లు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సరిత పంచాయతీ సెక్రటరీ రజిత అంగన్వాడి టీచర్స్ హెల్త్ ఏఎన్ఎం మరియు ఆశాలు ప్రైమరీ స్కూల్ టీచర్స్ గ్రామ పెద్దలు పిల్లలు అందరు కలిసి జూన్ 12న అంగన్వాడి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున నారాయణ గూడెం



అంగనవాడి కేంద్రంలో చిన్నారులకు చదువు నేర్పించడంతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించి రుచికరమైన మధ్యాహ్నం భోజనంతో సరైన విద్యాబోధనం అందించామన్నారు కాబట్టి చిన్నారి తల్లిదండ్రులు అంగన్వాడి పాఠశాలలకు తమ చిన్నారులను పంపించు అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారికి మరియు చిన్నారుల తల్లికి అందిస్తున్న పౌష్టిక ఆహార పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు,,

# కార్పొరేట్ పాఠశాలల మోజు వీడండి సర్కార్ బడులను ఆదరించండి..!





సర్కారు బడుల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, ఆధునిక సౌకర్యాలు
ఉచిత విద్యతోపాటు పుస్తకాలు, యూనిఫామ్స్ ప్రభుత్వ బడులకే సొంతం
- ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దామరచర్ల, జూన్ 12,( ప్రజాజ్యోతి ):** కార్పొరేట్ పాఠశాలల మోజులో పడి ఆర్థిక ఇబ్బందులుకొనితెచ్చుకోవడం కంటే, విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, యూనిఫార్మ్ ఉచితంగా అందజేసే సర్కారు బడులు మేలని అన్నారుమిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). ప్రొఫెసర్ జయశంకర్ - బడిబాట కార్యక్రమంలో భాగంగా దామరచర్ల మండలంలోని వాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల తో నిర్వహించిన సమా వేశంలో పాల్గొని మాట్లాడు తూ జూన్ మాసంలో పాఠశాలల ప్రారంభం అవగానే ప్రైవేట్ పాఠశాలల తల్లిదండ్రులు పిల్లల కు యూనిఫార్మ్ టెక్స్ బుక్స్ ట్యూషన్ ఫీజుల కొరకు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ఆర్థిక ఊబిలో ఇరుక్కుంటున్నారని, కాంగ్రెస్ ప్రజాపాలనలో వేసవికాలంలోనే పాఠశాలల్లో సమకూర్చిన రెండు జతల యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్కులు ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం రోజున పండుగ వాతావరణంలోఅందిస్తున్నామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల ద్వారా స్వయం సహాయక సంఘాలలోపనిచేయుచున్న మహిళలకుపాఠశాలల అభివృద్ధి బాధ్యత అప్పగించిందనివిద్యార్థుల తల్లులతో మదర్స్ కమిటీలను ఏర్పాటు చేసిందని ప్రతి మాసం తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశంలోవిద్యార్థుల ప్రగతి గురించి సమీక్షించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికిభాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. అనంతరం రెండు జతల యూనిఫార్మ్ ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎస్ఎస్సి ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించారు.అనంతరం దామరచర్ల మండల కేంద్రంలోనిఆధునీకరించిన భవిత కేంద్రాన్నిప్రారంభించి దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక పద్ధతిలో అందించే విద్యాభ్యాసం గురించి తెలుసుకొని వారి సంక్షేమానికి పాటుపడే ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వారి వెంట మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు కోలా శ్రీనివాస్,బండ వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు సిద్దయ్య, ఎల్ వి సత్యనారాయణ, బంటు కిరణ్, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఎండి యూసుఫ్, కుర్ర నాగు నాయక్, రవితేజ, గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతమైన ఏర్పాట్లతో అంగన్వాడిల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
ఐసిడిఎస్ పి ఓ రేఖల మమత



మిర్యాలగూడ,జూన్12, ( ప్రజాజ్యోతి ): గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన సౌకర్యాలతో ప్రభుత్వం అంగన్వాడీల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సదుపాయాలుకల్పించిందని మిర్యాలగూడఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. గురువారం అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండలంబండమీదిగూడెం సెక్టార్ యాద్గారుపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగంచేసుకోవాలని , అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు కలిగి ఉన్నాయని, ప్రీ స్కూల్ బుక్స్, భోదనోపకరణాలు, ఆట పాటల ద్వారా పిల్లల సృజనాత్మక నుమెరుగుపరిచే విధంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ విద్యపైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అందరూ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడేనాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని. విద్యా సంవత్సరం పున ప్రారంభం సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాలు, పువ్వులతో శోభాయమానంగా అలంకరించారు.పిల్లలకు పుష్పాలు అందించి పండుగ వాతావరణంలో సంతోషకారంగా ఆహ్వానించారు. అదేవిధంగా బడిబాటకు సంబంధించిన నినాదాలతో అమ్మ మాట- అంగన్వాడీ బాటర్యాలీ ను నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించారు. ఆనంతరం పిల్లలు, తల్లిదండ్రులతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపరచారు. అంగన్వాడీ కేంద్రంలో మొక్కను నాటి పోషణ వాటికను అభివృద్ధి చేయాలని, కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసుకోవాలని మమత కోరారు.ఈ విధంగా అందరికీ ప్రీ స్కూల్ పిల్లల నమోదు, పౌష్టికాహారం ప్రాముఖ్యతనువివరించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సెక్టార్ సూపర్వైజర్ హేమాదేవి విద్యా కమిటీ చైర్మన్ ఆర్, వసంత, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ కె.భాగ్య లక్ష్మి,సత్యలక్ష్మి, జె.లక్ష్మి, నాగూర్ బీ హెల్పర్ లక్ష్మమ్మ,ఎ.ఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు, లబ్ధిదారులు,తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పూర్వ ప్రాథమిక విద్యను

సద్వినియోగం చేసుకోవాలి :
ఏఎస్ వో కృష్ణవేణి



**నిడమనూరు,జూన్12 (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పూర్వ ప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మండల ప్రత్యేకాధికారి, ఐసీడీఎస్ నల్లగొండ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-2 లో అమ్మ మాట - అంగన్వాడీబాట కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు మెరుగైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నందున మూడేండ్ల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుముల ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సీడీపీఓ ఉదయశ్రీ, ఏసీడీపీఓ సువర్ణ, సూపర్వైజర్ సైదాబేగం, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, అంగన్వాడీ టీచర్లు పాక సునీత, ఏకుల రాజేశ్వరి, ఝాన్సీ లక్ష్మీరాణి , తదితరులు పాల్గొన్నారు.

## నిక్షయ్ పోషకాహార కిట్లు పంపిణీ



**మఠంపల్లి జూన్ 12 ప్రజా జ్యోతి** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు క్షయ వ్యాధి బాధితులకు క్షయ వ్యాధి చికిత్సలో భాగంగా వారికి పోషకాహారాన్ని అందించడం ద్వారా వారి వ్యాధి నిరోధకతను పెంచడం మరియు వారు క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేయడం ద్వారా మండలంలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు కృషి చేయాలని,ఇందుకు గాను అందరూ ఆరోగ్య సిబ్బంది మరియు మండల ప్రజలు అందరూ సహకరించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ కోరారు. ఒక్కొక్కరికి ఆరునెలల చికిత్సకు సరిపోయేలా మొత్తం 40 మందికి గాను 240 నిక్షయ్ పోషకాహార కిట్లు పంపిణీ చేశారు.ఒక్కొక్క కిట్ విలువ సుమారు 800 రూపాయలు ఉంటుందని తెలియజేశారు.ఎవరైనా దాతలు మరియు స్వచ్ఛంద సంస్థలు ఈ సహాయాన్ని వ్యాధి గ్రస్తులకు అందించిస్తే వారికి నిక్షయ్ మిత్ర అనే గౌరవాన్ని మరియు ప్రశంసా పత్రాన్ని అందించడం తెలియజేశారు. ఈ కార్యక్రమములో వైద్య సిబ్బంది మరియు క్షయ వ్యాధి గ్రస్తుల కుటుంబాలవారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా భోదన.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.



**నడిగూడెం ,జూన్ 12, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధన లభిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరితమ్మ సుధీర్ అన్నారు గురువారం మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ కొల్లు పాపయ్య చౌదరి ఎంతోమంది పేద విద్యార్థుల చదువు కొరకు 12 ఎకరాల భూమి ని దానం చేసి ఎంతోమంది విద్యార్థులు చదువుకొని వారి జీవితాల వెలుగు నింపుకోవడానికి కారణమయ్యారన్నారు ఉచిత విద్య మంచి భోజనం విశాలమైన ఆట స్థలం ఉచిత పాఠ్యపుస్తకాల తోపాటు దుస్తువు లు పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని చదువుతోపాటు మెళుకువలు నేర్పుతారని తెలిపారు ప్రవేటు తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాళ్ళు ఎంతోమంది ఉన్నత శిఖరాలలో ఉన్నారని తెలిపారు ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని నినాదించారు ఎంతో చరిత్ర గలిగిన హై స్కూల్ లో విద్యార్థులను చేర్పి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ఆమె పూర్వ విద్యార్థులకు తల్లిదండ్రులకు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ డిప్యూటీ తహసిల్దార్ ప్రియదర్శిని శోభన్ మీరాజుద్దీన్ కత్తి వెంకటేశ్వర్లు శ్రీదేవి అహల్యాదేవి పర్వతాలు బి ఎల్ ఎన్ చారి వేంకటేశ్వర్లు వీరబాబు తదితరులు ఉన్నారు...

# కవిత్వంలో నూతన ప్రక్రియకు శ్రీకారం సామెతలతో శతక పద్యాలు

పుస్తకావిష్కరణ లో కవులు




**మిర్యాలగూడ,జూన్ 12, (ప్రజాజ్యోతి):** కవిత్వంలో నూతన ప్రక్రియకు శ్రీకారం చుడుతూ సామెతలతో పద్యాలనేది ఎవరు చేపట్టని విధంగా తేలికైన పదాలతో 102 సామెతలతో చక్కటి పద్యాలను ఆటవెలదిలో రచయిత రాయడం అభినందనీయమన్నారు క అష్టావధాని కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి. బుధవారం స్థానిక విద్యానగర్ కాలనీ వరసిద్ధి వినాయక దేవాలయంలో భాషా ప్రవీణ వారణాసి ఆంజనేయులు రచించిన సామెతలతో హితబోధ శతకము పుస్తకావిష్కరణ కవులు, కళాకారులు, తెలుగు భాష ప్రవీణులు, పండితుల హర్షధ్వానాల మృగశిర కార్తె పూర్ణిమలో ఏరువాక సాగుతున్నట్లుగాసామెతలతో హితబోధ శతకం అజరామర కీర్తిని పొందు నని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు తడకమళ్ళ రామచంద్రరావు, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు పులి కృష్ణమూర్తిశర్మ, వారణాసి కోటేశ్వరశర్మ, శ్రీధరశర్మ, నందికొండ చంద్రయ్య, పుల్లభట్లలక్ష్మీ నారాయణశర్మ, లక్ష్మీ నరసయ్య, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వేతన బకాయిలు చెల్లించడం పట్ల సీఐటీయూ హర్షం



**మిర్యాలగూడ,జూన్12, ( ప్రజాజ్యోతి ):** మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాల బకాయిలు చెల్లించడం పట్లసిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలోమాట్లాడుతూ సిఐటియు పోరాట ఫలితంగా అధికారులు దిగివచ్చి పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేశారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని ఎన్నో ఏళ్లుగా సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో ప్రకటించిందని కానీ కొన్నాళ్లపాటు పెంచిన వేతనాలు అమలు చేయలేదని ఆరోపించారు. పెంచిన వేతనాలు బకాయిలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళన చేశామని గుర్తు చేశారు. సంబంధిత మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేశామని స్థానిక సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు స్థానిక ఎమ్మెల్యేకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశామన్నారు. పెంచిన వేతనాల బకాయిలు చెల్లించేలా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చామనితెలిపారు. దాని ఫలితంగా పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేశారని చెప్పారు. మున్సిపల్ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేసినందుకుఅధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, తేలుకుంట్ల పాపిరెడ్డి, గుణగంటి రామచంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వెంకన్న ఉన్నారు.

## పాలడుగు ప్రసాద్ మృతి బాధాకరం మార్కెట్

కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతిమ్మ సుదీర్.



**నడిగూడెం ,జూన్ 12 ,ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని కేశవాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పాలడుగు ప్రసాద్ మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు గురువారం అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన ప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు మాజీ సర్పంచ్ ఎంపీటీసీగా మార్కెట్ డైరెక్టర్ గా అనేక కీలక పదవులు చేపట్టి గ్రామాభివృద్ధి కోసం ప్రజల కోసం ప్రసాద్ ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు ఆయన మృతి పార్టీకి గ్రామానికి తీరని లోటని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు

## లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా న్యాయవాదులు కృషి చేయాలి

ఇన్చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య హుజూర్ నగర్,



**జూన్ 12 (ప్రజా జ్యోతి):** ఈనెల 14 న స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి న్యాయవాదులు కృషి చేయాలని ఇన్ చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య న్యాయవాదులను కోరారు. హుజూర్ నగర్ కోర్టు ప్రాంగణంలో గురువారం ఆమె న్యాయవాదులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా న్యాయవాదులు కృషి చేయాలని ఆమె కోరారు. న్యాయస్థానాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లకు లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. కక్షిదారులను చైతన్యపరిచి వారిలో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడే విధంగా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునే విధంగా కక్షిదారులను న్యాయవాదులు చైతన్య పరచాలన్నారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, చెక్ రోడ్డు ప్రమాద పరిహార తదితర అన్ని కేసులను పరిష్కరిస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, జుట్టుకొండ సంధ్య, షేక్ లతీఫ్, గొట్టె ప్రశాంత్, నాగేందర్ నాయక్, మంత్రి పగడ నరసింహారావు, కొట్టు సురేష్, పెండెం సాయిరాం, పాలేటి శ్రీనివాసరావు, వెంకటేష్ నాయక్, కమతం నాగార్జున, రమణారెడ్డి, వట్టికూటి అంజయ్య, శ్రీను నాయక్, రామినేని వెంకటేష్, ఎం ఎస్ రాఘవరావు, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితోనే భూముల సమస్యలన్నింటికి పరిష్కారం






మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

ఫోటోరైటప్ :వెనిగండ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న అంకతి సత్యం

**నిడమనూరు,జూన్ 12(ప్రజాజ్యోతి):** భూ భారతి అమలుతో భూముల సమస్యలన్నింటికి పరిష్కారం అవుతాయని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. గురువారం మండలంలోని వెనిగండ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సులో భాగంగా తహశీల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతూ ధరణి చట్టంలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, అమలు చేస్తుందని, భూ యజమానులు సమస్యలపై ధరఖాస్తులు సమర్పించి పరిష్కరించుకోవాలన్నారు.అదేవిధంగా భూ సమస్యల పరిష్కారానికి అమలు చేస్తున్న భూ భారతితో రైతులకు మెరుగైన ప్రయోజనం చేకూరుతుందన్నారు. భూ సమస్యలపై ధరఖాస్తులు సమర్పించి పరిష్కరించుకోవాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 170 మిస్సింగ్ సర్వే నెంబర్ 12,పెండింగ్ మ్యుటేషన్ 11డిఎస్ పెండింగ్ - 01,విస్తీర్ణం సవరణ -25,భూమి స్వభావం- 2,ఆధార్ చేంజ్ -0,పివోబి రిమూవల్ - 0,అసైన్ మెంట్- 38,ఇనాం -0,ఫౌతి- 1,ఇతర -79 మంది నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సందీప్, దాడి రాజిరెడ్డి, మండల సర్వేయర్ విజయ్ కుమార్, నాయకులు పోలె డేవిడ్, ముంగి శివమారయ్య, కట్టెబోయిన గోవర్ధన్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ పోలె రవి, నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్, బొల్లం రవి యాదవ్, వట్టె మహేశ్ యాదవ్, పోలె ఇసాక్ , తదితరులు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్? ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది




కర్షకుల సాంప్రదాయ పండుగ ఏరువాక జాతరలా ఏరువాక ను ప్రారంభించిన - ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దామరచర్ల, జూన్ 12,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతుకు ఎలాంటి ఇబ్బందులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). దామరచర్ల మండలంలోని వీర్లపాలెంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏరువాక' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడంసంప్రదాయంగా వస్తుందని గుర్తుచేశారు. పొలంలో దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భూమిని గౌరవించడం దీని ముఖ్యఉద్దేశ్యమనిఅన్నారు. వర్ష రుతువు ఆరంభం లో తొలకరి చినుకు కోసం రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు భూమి పూజ చేస్తారని,నాగలి, ఎద్దులు, ఇతర సేద్యానికి సంబంధించినపనిముట్లను పూజిస్తారని తెలిపారు.ఇది వ్యవసాయం, ప్రకృతి మధ్య సంబంధాన్ని గుర్తుచేస్తుందని అన్నారు. ౖ రైతులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సాయం, మద్దతు ధర ఇస్తుందన్నారు. నిరంతర పర్యవేక్షణతో కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా తగు చర్యలుచేపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు చల్లాఅంజిరెడ్డి, బంటు కిరణ్, మాజీ ఉపసర్పంచ్ నాగు నాయక్, అడిషనల్ ఏడి సైదా నాయక్,వ్యవసాయ శాఖ అధికారులు, మండల నాయకులు , రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

తహసిల్దార్ వాజిద్ అలీ



**కోదాడ టౌన్, జూన్ 12 ( ప్రజా జ్యోతి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే గ్రామ గ్రామాన భూభారతి రెవెన్యూ సదస్సులని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వాజిద్ అలీ అన్నారు. గురువారం కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామం మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలు తెలుపుతూ 60 మంది రైతులు దరఖాస్తులు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి దరఖాస్తులనుపరిష్కరిస్తామన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మందలపు శేషు, శెట్టి పూర్ణచంద్రరావు, ఆర్ఐలు రాజేష్, జగదీష్, రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఎస్పిఆర్ పాఠశాలపై ఎంఈఓ కు ఫిర్యాదు

:ఏ.ఐ.ఎస్.ఎస్ వినోద్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు



**మల్లేపల్లి, జూన్ 12,(ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఎస్పిఆర్ పాఠశాల పేరుతో ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్నా పాఠశాలపై చర్యలు తీసుకోనీ వెంటనే ఆ పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్) దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ వినోద్ నాయక్ గురువారం కొండమల్లేపల్లి మండల విద్యాశాఖ అధికారి రామావత్ నాగేశ్వరరావు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక పాఠశాల గుర్తింపు కలిగి ఉండి అదే పాఠశాల పేరుపై కాకుండా ఎస్పిఆర్ పేరిట అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను మభ్యపెట్టీ మోసగిస్తూ అక్రమ అడ్మిషన్లు చేసిన పాఠశాల మరియు యాజమాన్యం పై తక్షణం చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కి ఫిర్యాదు పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు జూన్ 12 (ప్రజా జ్యోతి):** నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నకిలీ విత్తనాలు అరికట్టడంతోపాటు రైతులకు నాణ్యమైన విత్తనాలను,ఎరువులను, పురుగుమందులను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, సీజన్ ప్రారంభ దశలోనే ఉన్నందున రెవిన్యూ,వ్యవసాయ అధికారులు,పోలీస్ అధికారుల పర్యవేక్షణలో నకిలీ వ్యాపారస్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గతంలో రైతు భరోసా పెండింగ్లో ఉన్నటువంటి వారికి, 2025 కలిపి సీజన్ రైతు భరోసా రైతు ఖాతాలోని జమ చేయాలని ఆయన అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతాంగానికి రుణమాఫీ చేసి తిరిగి పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు. కొత్తగా పాస్ బుక్ కలిగిన రైతాంగానికి నాబార్డ్ స్కేల్ ఆప్ ఫైనాన్స్ ప్రకారంగా రుణ పరిమితిని పెంచి రైతులకు పంట రుణాలు అందించాలని ఆయన అన్నారు. బీటీ-3 ప్రత్తి విత్తనాలు నాటిన వారికి , ఆ పొలంలో పనిచేసే వారందరికీ క్యాన్సర్, చర్మ సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఈ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.బీటీ-3 విత్తనాలను



ప్రభుత్వం నిషేధించింది అంటే మనం అర్థం చేసుకోవాలన్నారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు సరిగ్గా అవగాహన కల్పించకపోవడంతో ప్రజల నుండి స్పందన కరువైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగుదాల వెంకటేశం, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం

**- డీఈవో బొల్లారం బిక్షపతి**


**హాలియా,జూన్12(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పిస్తే వారికి నాణ్యమైన విద్యను అందిస్తామని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి భరోసా కల్పించారు.వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.అందులో భాగంగా హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన అనుభవం గల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. క్రమశిక్షణతో పేర్కొన్నారు.ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మొదటిరోజు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పుస్తకాలు అందజేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం ఆరగించి సంతృప్తి చేశారు.కార్యక్రమంలో



మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హైమావతి, కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న,శైలజ, సైదులు, నరసింహారెడ్డి, రామకృష్ణా రెడ్డి, సైదిరెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, అరవింద్ కుమార్, నాగేశ్వర్, అక్కయ్య బాబు, శకుంతల, పార్వతమ్మ, రవీందర్, వెంకట్ రెడ్డి, షాబుద్దీన్, కృష్ణవేణి, కల్పలత, అంజయ్య, వెంకట్ రామ్ రెడ్డి, షాబుద్దీన్, రమావత్ రవి, శ్రీదేవి, ముజాహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి.. ప్రాణదాతలు కండి

**హాలియా,జూన్12(ప్రజా జ్యోతి) :**తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేసేందుకు యువత విరివిగా పాల్గొనేందుకు ముందుకు రావాలని హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గారెడ్డి కోరారు.అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడాలని చెప్పారు. ఆపదలో ఉన్న వారిని కాపాడాలని లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మైనార్టీ నాయకులు మహమ్మద్ బాబుద్దీన్,ఏడుకొండలు,కృష్ణ గౌస్ బాబా తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల భవిష్యత్తుతో ఆటలాడోద్దు

: ఏబీవీపీ




**మల్లేపల్లి, జూన్ 12,(ప్రజాజ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున కొండమల్లేపల్లి లో ఎస్ పి ఆర్ పాఠశాల పేరుతో ప్రభుత్వ గుర్తింపు లేనప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. పాఠశాలలో అడ్మిషన్స్ తీసుకుంటున్నారు అనే విషయం తెలుసుకొని ఏబీవీపీ బృందం ఆ పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని ప్రశ్నించగా ఎస్ పి ఆర్ పాఠశాలకు అనుమతి లేదని ఒప్పుకున్నారు. కాబట్టి అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులని అడ్మిషన్లు తీసుకోవడం చట్టారీత్యా నేరం కాబట్టి ఉన్నత అధికారులు స్పందించి ఎస్పీఆర్ పాఠశాల పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తున్నది ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, లింగాల రాకేష్, కార్తీక్, పండు, చందు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కోశాధికారిగా లింగయ్య.



**నాగారం జూన్ 12 ప్రజా జ్యోతి.** బిజెపి మండల కోశాధికారిగా నాగారం బంగ్లా గ్రామానికి చెందిన నీలం లింగయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం నాగారం బిజెపి మండల అధ్యక్షుడు కుంభం కరుణాకర్, బిజెపి జిల్లా నాయకులు మల్కాపురి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో కోశాధికారిగా ఎన్నికైన లింగయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కోశాధికారిగా ఎన్నికైనటువంటి లింగయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి తను శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాష బోయిన యాదగిరి, నరసింగ వెంకన్న, ఎల్లా చారి, చింటూ, నోముల యాకోబు, బొబ్బలి కిరణ్, వంగూరి మహేష్, భార్గవ్, గణేషు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో దేశానికి ప్రమాదం

-ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోడీ
-కాళేశ్వరంపై అధికార, ప్రతిపక్ష పరస్పర ఆరోపణలతో కాలయాపన
-పెండింగ్ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




హుజూర్ నగర్, జూన్ 12 (ప్రజా జ్యోతి) : ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపితో దేశానికి ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను దేశంలో బిజెపి ప్రభుత్వం కాల రాస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అక్రమంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఓట్ల కోసం మోడీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తుందని అన్నారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజంన్ని నిర్మూలిస్తామని పదే పదే ప్రకటనలుచేస్తు నరమేధం సృష్టిస్తూ మావోయిస్టులను కాల్చి చంపి వేస్తున్నారన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా కాల్పులకు తెగబడుతుందన్నారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచన మేరకు పాకిస్తాన్ తో మాత్రం చర్చలు జరుపుతామని ప్రకటించిన మోడీ ఈ దేశ పౌరులైన మావోయిస్టులతో ఎందుకు చర్చలకు సిద్ధం కావట్లేదని ప్రశ్నించారు. బిజెపి తప్పుడు పద్ధతులను ప్రశ్నిస్తే దేశద్రోహం కేసులు పెడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతి ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రైతాంగానికి వెంటనే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న దేశవ్యాప్తంగా పాలస్తీనాకు సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఎం కేంద్ర కమిటీ నిర్వహించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపి వేయాలని నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ప్రాధాన్యత అనే క్లాసును సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, నయా ఉదారవాద విధానాలు అనే క్లాసును కార్మిక సంఘం నాయకులు శివకుమార్, భవిష్యత్ కర్తవ్యాల లా క్లాసులను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి బోధించారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, కందగట్ల అనంతప్రకాష్, షేక్ యాకూబ్, కొదమగుండ్ల నగేష్, వట్టెపు సైదులు,మండల కార్యదర్శులు పోషణబోయిన హుస్సేన్, మాలోత్ బాలునాయక్, సిరికొండ శ్రీను,ఐద్వాజిల్లా అధ్యక్షురాలు తంగళ్ళ వెంకట చంద్ర,నాయకులు శీలం శ్రీను,తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, తురక వీరయ్య, నర్సింగ్ లింగమ్మ, రేపాకులవీరస్వామి, ఇందిరాల త్రివేణి, నకినబోయిన శంభయ్య, పాశం వీరబాబు, పంగా వెంకటి, దుగ్గి వేణు, మీసాల వీరబాబు, ఇంటితిరపయ్య, ముసిని శంభయ్య, ఉపతల గోవిందు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లితండ్రులకు అవగాహన




అనంతగిరి, జూన్, 12(ప్రజాజ్యోతి) మండల పరిధిలోని కొత్త గోల్ తండా 1వ అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మంగా అధ్వర్యంలో బుధవారం అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీవో పారిజాతం హాజరై పిల్లలకు అక్షరాభ్యాసం చేసి మాట్లాడారు మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా సమగ్రాభివృద్ధి ఉంటుందని,కావున ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య అందించడంతో పిల్లల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాల ద్వారా చిన్నారులు నేర్చుకుంటారన్నారు. చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో యూనిఫామ్స్, ఫ్రీ బుక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గంగా,ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ మోతి లాల్,ఉపాధ్యాయులు శ్రీదేవి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



వలిగొండ జూన్12(ప్రజాజ్యోతి న్యూస్): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నాగారం సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూసీ బ్రిడ్జ్ దాటిన తర్వాత నాగారం పరిధిలోని హెచ్ పై పెట్రోల్ పంప్ సమీపంలో చిట్యాలకు వెళ్లే రహదారి వైపు బుధవారం రాత్రి 1 గంట 30 నిమిషముల సమయాన పెట్రోలింగ్ చేపడుతున్న సమయంలో రోడ్డు పక్కన ఒక కారు ఆగి ఉండటాన్ని గమనించిన స్థానిక పోలీసులు అనుమానంతో కారును తనిఖీ చేశారు. డ్రైవర్ సీట్లో ఉన్న వ్యక్తి అప్పటికే మరణించి ఉన్నాడని. మృతుని వద్ద లభించిన ఆధార్ కార్డు, లైసెన్స్ ల వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోని , ప్రకాశం జిల్లా, దర్శి మండలం, శివరాజనగర్ కు చెందిన బండారి కృష్ణ(40) తండ్రి నరసింహగా ఆదారాలు ఉన్నాయని, మృతి చెందిన వ్యక్తి మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

## మాత్రమే బస్సులను ఆపాలి.

డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయకూడదు పిల్లలను గమ్య స్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలి. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి మరియు సెల్ఫోన్లు ఉపయోగించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోబడును. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. మరియు బస్సులో సీటు కెపాసిటీకి మించి స్కూల్ పిల్లలను ఎక్కించరాదు, ఎక్కించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడును.షేక్ జిలాని మోటార్ వాహన తనిఖీ అధికారి కోదాడజి

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల, యూనిఫామ్ లు పంపిణీ

అనంతగిరి మాజీ ఎంపీపీ చుందూరి వెంకటేశ్వరరావు



అనంతగిరి, జూన్, 12( ప్రజా జ్యోతి) అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాల నందు 1 తరగతి నుండి 5వ తరగతి వరకు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 6 నుండి 10తరగతి వరకు తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు యూనిఫామ్ పంపిణీ చేసి అనంతగిరి మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వారు అందించే ఉచిత యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని మరియు ప్రభుత్వ స్కూళ్లలో విద్య అభ్యసించాలని వారు సూచించారు ఇట్టికార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బావ సింగ్, సీనియర్ ఉపాధ్యాయులు పోటుశేఖర్, గద్దె రామారావు, వీరబోయిన సైదులు, అంగన్వాడి సిబ్బంది, వి బి కే సిబ్బంది, సంఘ బంధం లీడర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారూరూరూ

# కలెక్టర్ స్వహస్తాలతో మూడు అవార్డులు,





ప్రశంషా పత్రాలు స్వీకరించిన మండల విద్యాధికారి

మండల స్థాయిలో

ఉత్తమ పాఠశాల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకీడు

ఉత్తమ ఉపాధ్యాయుడు :ఎస్ కే యూసఫ్ ఎల్లాపురం

**ఉత్తమ విద్యార్థిని: పదిలో 504 మార్కులు సాధించిన దేహశ్రీ** పాలక వీడు, జూన్ 12(ప్రజా జ్యోతి): 2024 25 విద్యాసంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్, విద్యాశాఖ పైనిర్వహించిన సమీక్ష సమావేశం నందు సూర్యాపేట జిల్లాలోని గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులను సత్కరించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటుచేసినారు. ఈ ప్రధానోపాధ్యాయులు, పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు . ఈ సందర్భంగా "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకవీడు "మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా నిలిచింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి అయిన కాటా ఇంజమూరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుల స్వీకరించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివి 504 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని జి దేహశ్రీ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. పాలకవీడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ%శీ% లో పదవ తరగతి పూర్తి చేసి జిల్లాలోనే కేజీబీవీ విభాగంలో 564 మార్కులతో మొదటి ర్యాంకు సాధించిన చెవుల స్రవంతి, జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం, అవార్డు అందుకోవడం జరిగింది. పాలకవీడు మండలంలో ఎల్లాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్కే యూసుఫ్ మండల స్థాయిలో నాణ్యమైన గుణాత్మక విద్య అందించడంలో నూతన పద్ధతులను అవలంబించినందుకు గాను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సీత కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ విధంగా మొత్తం పాలకవేడు మండలానికి నాలుగు అవార్డులు రావడం పట్ల మండల విద్యాధికారి కాటేఅంజమూరు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించే విధంగా కృషి చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ పాలకవీడు స్పెషల్ ఆఫీసర్ సుజాత, జాన్పాడు ప్రధానోపాధ్యాయులు కే లింగయ్య, ఎల్లాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ యూసఫ్, పీఎం ఎంపీపీ ఎస్ బొత్తల పాలెం ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్, కొండ బాలకృష్ణ, సిహెచ్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలి

వచ్చేనెల జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచుకుందాం

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,రాష్ట్ర నాయకులు మునగాల మండల ఇన్చార్జి వడ్డేపల్లి కోటేష్ మాదిగ



**మునగాల జూన్ 12 (ప్రజా జ్యోతి):-**మండలకేంద్రంలో ఎస్సీ కాలనీలో సత్యమ్మ గుడి వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగాఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్రనాయకులు మునగాల మండలఇంచార్జ్ వడ్డేపల్లి కోటేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జులై 7.న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మునగాల మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించాలనిప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలని తెలియజేశారు. మాదిగల దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేసాడని, ప్రతి సంక్షేమ పథకం లో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని తెలిపారు.మాదిగ జాతి కోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటు పడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషాదయకమని,ఆ పద్మశ్రీ పేద వర్గాలకు వచ్చిందని, జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలో తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని, దాంట్లో భాగంగా ఎల్ఈడి స్క్రీన్ లు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానాన్ని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను మాదిగ, మాజీ ఉపసర్పంచ్ లంజపల్లి వెంకయ్య,లంజపల్లి సత్యం, ఇట్టికాల వెంకన్న,ఇటికాల వెంకటరాములు, జిల్లాపల్లి పిచ్చయ్య, లంజపల్లి లాజర్, జిల్లా తిరపయ్య, లంజపల్లి రఘునాథం, మునగాల మండల మాదిగ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం



**పాలక వీడు, జూన్ 12( ప్రజా జ్యోతి ):**సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బోత్తలపాలెం అంగన్వాడి కేంద్రం 1, 2, కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బడిబాట కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్, ప్రైమరీ స్కూల్ టీచర్స్ ల ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని ప్రతి ఇంటి తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి వారిని సందర్శించి అంగన్వాడి స్కూల్లో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రీస్కూల్ వర్క్ బుక్స్, పెగ్గ్ బోర్డ్, మూడు నుండి నాలుగు సంవత్సరాలలోపు పిల్లలకు ఎల్కేజీ, నాలుగు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు యూకేజీ, అనేకరకాలైన కథల పుస్తకాలు, పూర్వ గణిత భావనలు, ప్రీ స్కూల్ కు సంబంధించిన ఆట వస్తువులు టేబుల్స్ రంగురంగుల బొమ్మలు మేథో వికాసాన్ని పెంపొందించేందుకు ఇప్పుడున్న ప్రభుత్వ ఆదేశాల మేరకు వినూతమైన పాఠ్య పుస్తకాలు వారికుండే వసతులు స్కూల్, యూనిఫామ్స్, మెరుగైన విద్య వైద్యం సరికొత్తగా రూపుదిద్దుకున్నాయి, భోజన సౌకర్యం ఇంకా మెరుగుపరిచేందుకు ప్రభుత్వ నిర్ణయాల మేరకు మంచి భోజనం అందించాలని నిర్ణయించారు,అంగన్వాడి ప్రీ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం బోధన పద్ధతి చాలా చక్కగా రూపుదిద్దుకుంది, కావున అందరూ మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించాలని చెప్పడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, అంగన్వాడి టీచర్స్, జానకమ్మ ప్రేమలత, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు పూలా సింగ్, ఝాన్సీ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన గిరి రమ



**నాంపల్లి,జూన్,12(ప్రజాజ్యోతి):**మండలంలోని చిట్టెంపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను గురువారం మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కామ్రేడ్ గిరి రమ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుంచి మంజూరైన రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుషిపాక సంజీవ, శ్రీశైలం, సిపిఐ నాయకులు గిరి స్వామి, కానుగుల మహేష్, కాంగ్రెస్ నాయకులు బుషిపాక లక్ష్మయ్య, జంగయ్య, అబ్బనబోయిన రమేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ వద్దు





ప్రతి దశలోనూ నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేయాలి
మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్

గరిడేపల్లి,జూన్ 12(ప్రజా జ్యోతి):ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ వద్దని,ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల నాణ్యత గురించి ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు పారదర్శకంగా పకడ్బందీగా నాణ్యత లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. పనుల నిర్వహణ ఉపాధి హామీ రికార్డులు,సౌకర్యాలను పరిశీలించడంతో పాటు పనుల నాణ్యత,వ్యయాన్ని అంచనా వేయడం,జరిగిన పనిపై నివేదిక ఇవ్వడం, పనుల తనిఖీ,లెక్కింపు, పనులు రిజిష్టర్లో నమోదు చేయడం వంటి వాటి గురించి వివరించారు.పిపిటి ద్వారా పనుల నాణ్యత గురించి ఏపీఓ సురేష్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ,ఎంపీఓ మహమ్మద్ ఇబ్రహీం,ఏపీవో సురేష్,ఈసీ సుజాత,టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ మేట్లు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మహిళ మృతి

వైద్యుల నిర్లక్ష్యం అంటూ బంధువుల ఆరోపణ
హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన, ఫర్నిచర్ ధ్వంసం



మిర్యాలగూడ, జూన్ 12,(ప్రజాజ్యోతి):వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన మహిళ మృతి చెందిన ఘటన గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ లో చోటుచేసుకుంది.మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన చెవులపాటి జానకమ్మ (65) అనే మహిళ గత మూడు రోజుల క్రితం గుండెనొప్పితో జ్యోతి హాస్పిటల్ లో వైద్యం కోసం చేరారు.చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. అయితే జానకమ్మ మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ఆమె కుటుంబసభ్యులు హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు. అలాగే హాస్పిటల్ లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. గంట ముందు వరకు ఆరోగ్యంగా ఉన్న తమ తల్లిని వైద్యం కోసం ల్యాబ్ లోకి తమకు చెప్పకుండానే తీసుకువెళ్లి నిర్లక్ష్యంతో వ్యవహరించి సరైన వైద్యం చేయకుండా తమ తల్లి మృతికి డాక్టర్లు కారణమయ్యారని మృతురాలి కుమారుడు రమేష్ ఆరోపించారు. అంతేగాక తమ తల్లి జానకమ్మచనిపోయినప్పటికీ నిర్ధారించకుండా డాక్టర్లు జాప్యం చేశారని అన్నారు.సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితినిసమీక్షించారు.ఈ విషయంపై జ్యోతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ మువ్వా రామారావు వివరణ ఇస్తూ జానకమ్మ మృతిలో డాక్టర్ల నిర్లక్ష్యం లేదన్నారు.ఆమెకు ఎంజోగ్రామ్ చేసి స్టెంట్లు వేసేందుకు ల్యాబ్ లోకి తీసుక వెళ్తుండగా రెండోసారి ఆకస్మికంగా గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు తెలిపారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి సన్మానం



బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి

చండూరు జూన్ 12 (ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం 11 ఏళ్ల ప్రొఫెషనల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి సన్మానించిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి. వీరితోపాటు జిల్లా అధ్యక్షులు డా .నాగం వర్షిత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## భవిత....దివ్యాంగులకు ఇచ్చేను చేయూత..!

దామరచర్ల లో భవిత కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



దామరచర్ల,జూన్12, (ప్రజాజ్యోతి ): దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక ఎం ఆర్ సి కార్యాలయం వద్ద దివ్యాంగుల కోసం నిర్మించిన భవిత కేంద్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గురువారం ప్రారంభించారు. దివ్యాంగుల మానసిక వికాసంతో పాటు, శారీరక వైకల్యం వారికి శారీరక దారుఢ్యం పెంపొందే విధంగా ఫిజియోథెరపీ అందించే పాఠశాల అయిన భవిత కేంద్రం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక నిధులతో, మరిన్ని అదనపు సౌకర్యాలు కల్పిస్తూ పునర్నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. రవితేజ, నాగునాయక్, కిరణ్, మండల ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎఈఓ బాలాజీనాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## భూభారతి తో భూ సమస్యలు పరిష్కారం



చిట్యాల జూన్ 12 (ప్రజా జ్యోతి)బీ చిట్యాల మండలంలో వెలిమినేడు చిట్యాల గ్రామాలలో తహసిల్దార్ జి కృష్ణ నాయక్,నయాబ్ తహసిల్దార్ విజయ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. భూ సమస్యలు ఉన్న రైతులు రెవిన్యూ సదస్సుల్లో అధికారులకు ఆర్జీలు అందజేశారు.రికార్డుల్లో పేరు నమోదు కాలేదని,విస్తీర్ణంలో భూమి తక్కువగా నమోదయిందని,పేర్ల మార్పిడి జరగలేదని ఇలాంటి సమస్యలు ఉన్న రైతులు ఆర్జీలు అందజేశారు చిట్యాల 63, వెలిమినేడు 173 దరఖాస్తులు అందజేసి అధికారుల నుండి రసీదు పొందారు.తహసిల్దార్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. తమ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఆర్డిఓ కలెక్టర్ కు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, జడల చిన్న మల్లయ్య,బొంతల అంజిరెడ్డి, సర్వేయర్ రజనీకాంత్,ఆర్ ఐ లు అమర్నాథరెడ్డి,జానీ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు కృష్ణవేణి, దయాకర్,రమేష్, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్ కు గేటు బహూకరణ



మునగాల జూన్ 12 (ప్రజా జ్యోతి):-మునగాల మండలం బరకత గూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 1 కు గడ్డం చంద్రారెడ్డి గేటును బహూకరించారు. గడ్డం చంద్రారెడ్డిని అంగన్వాడీ సూపర్వైజర్ బెజవాడ సరిత శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి అంగన్వాడి సెంటర్ కు దాతల సహకారం అందించాలని కోరారు. ప్రతి అంగన్వాడీ సెంటర్లో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేసి మొక్కలను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కాలే సునీత, షేక్ షబానా, గ్యార సుధారాణి ,షేక్ అమీదా బేగం, అంగన్వాడి హెల్పర్లు ములుగురి ఎల్లమ్మ, యాం పంగి ఇందిరమ్మ ,వివోఏ మాదాసు భాగ్యమ్మ, పొదుపు సంఘం జిల్లా అధ్యక్షురాలు మల్లేటి సరస్వతి, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి

హైదరాబాద్ : విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలని ఎబివిపి డిమాండ్ చేసింది వవ మేరకు బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్-కూకట్పల్లి విభాగ్, సికింద్రాబాద్ జిల్లా, వాణీ నగర్ శాఖ ఆధ్వర్యంలో నిరసనలు

# భవిత సెంటర్ ను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

**చందూరు జూన్ 12 (ప్రజా జ్యోతి):** పిల్లల ప్రత్యేక అవసరాల కోసం ఏర్పాటుచేసిన భవిత కేంద్రా న్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్ సూచించారు గురువారం నూతన విద్యా సంవత్సరం 2025 బి 26 సంవత్సరం చందూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో సిడబ్ల్యూఎస్ ఎన్ పిల్లల కొరకు ఏర్పాటు చేసిన భవిత సెంటర్ ను జెసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు అయినా విద్యార్థులతో ముచ్చటించారు భవిత సెంటర్లో విద్యార్థుల వివరాలు సంబంధించిన మెటీరియల్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు యూనిఫాం అందజేసి స్వీట్స్ పంచారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల నమోదు అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలు యూనిఫాం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి, హై స్కూల్



హెచ్ఎం ఏ. బిక్షం, ఎల్ఎఫ్ హెచ్ ఎం పి యాదగిరి, మాజీ ప్రజా ప్రతినిధి దోటి వెంకటేశం, ఉపాధ్యాయులు బిక్షపతి, నరేందర్, సాయి, శిరీష, విజయలక్ష్మి, సారమ్మ, ఐఈఆర్ పి. ప్రమీల ఏఏపిసి చైర్మన్ మంగమ్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ జి. శ్రీకాంత్ వీరితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.

80మానవ సంక్షేమంపై దేశవ్యాప్తంగా రామాలయం ఫౌండేషన్ ఆధ్యాత్మిక ప్రచారం

## తెలంగాణ స్పీకర్‌ను కలిసిన యూపీ స్పీకర్



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సతీష్ మహానా దంపతులు బంజారాహిల్స్, మంత్రుల నివాసంలోని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అధికార నివాసానికి విచ్చేసారు. తన నివాసానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ స్పీకర్ దంపతులను స్పీకర్ ప్రసాద్ కుమార్ శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించి మెమొంటో బహుకరించారు. ఈసందర్భంగా తెలంగాణ, ఉత్తరప్రదేశ్ శాసనసభల నిర్వాహణపై ఇరువురు స్పీకర్లు ముచ్చటించారు.

## ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తాం



**సిద్దిపేట :** పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామని మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ నారాయణ తెలిపారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్కూల్స్ బస్సులను తనిఖీ చేసి వాహనాల యొక్క పూర్తి డాక్యుమెంట్సు పరిశీలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే శాఖ పరంగా చర్యలు తప్పవన్నారు. పరిమితికి మించి వాహనాల్లో విద్యార్థులను తరలించకూడదన్నారు. నిరంతరం స్కూల్ బస్సుల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బస్సుల కండీషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్ట వచ్చన్నారు. ఒక్క రోజుతోనే కాకుండా నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతాయన్నారు.

## పోషణతో కూడిన విద్య అందించడం లక్ష్యం

**కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి**

**కోరుట్ల :** అంగన్ వాడీ కేంద్రాలలో పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని బుడిగ జంగాల కాలనిలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట ? అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల నమోదు, ప్రీస్కూల్ హాజరు పెంచడం అమ్మ మాట అంగన్ వాడీ బాట లక్ష్యం అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా అంగన్ వాడీ కేంద్రం బదులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబసును రూపొందించారని, ఆటపాటలతో పిల్లలకు విద్య, సృజనాత్మక వెలికితీయడం జరుగుతుందని అన్నారు. అంగన్ వాడీల్లోని పిల్లలకు ప్రభుత్వం యూనిఫాం, ఆట వస్తువులు, ఫర్నిచర్, మ్యాట్లు,ప్రియదర్శిని పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలకు అమ్మ ఒడి అనంతరం అంగన్ వాడి బడి ఒడి ద్వారా మెరుగైన సేవలు అందజేయను న్నామని తల్లిదండ్రులు దగ్గరున్న అంగన్ వాడీల్లో పిల్లల చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ సరిత, ఆయా, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యోగా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అందరూ పాల్గొనాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



**సూర్యాపేట కలెక్టరేట్, జూన్ 12(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ 11వ యోగ ఉత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్ను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ గురువారం రాత్రి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిఎంహెచ్వో తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు యోగ,ధ్యానంతో మానసిక ప్రశాంతత ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడంతోపాటు ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. ఈ నెల 21వ తేదీన సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు జిల్లా అధికారులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో చంద్రశేఖర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నునావత్ కుమార్ ,డాక్టర్ బి రామకృష్ణ ,డాక్టర్ విజయ సారథి, డాక్టర్ రాంప్రసాద్, యోగ శిక్షకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో క్రీడా పోటీలు.

**విద్యార్థులు సదవకాశాన్ని వినియోగించుకోగలరు మండల విద్యాధికారి నర్రా సబితా**



**అడ్డగూడూర్ జూన్12 (ప్రజా జ్యోతి)** నాలుగవ తరగతి లో స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో జూన్ 16 నుంచి 19వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడును. ఈ పరీక్షలో పాల్గొనడానికి గల అర్హతలు 01.09.2016 నుండి 31.08.2017 తేదీ లోపల జన్మించి ఉండాలి. అదేవిధంగా ఈ క్రింద తెలిపిన పోటీలు నిర్వహించబడతాయని అడ్డగూడూర్ మండల విద్యాధికారి నర్రా సబితా తెలిపారు 1)30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ 2) స్టాండింగ్ బ్రాడ్ జంప్ 3)800 మీటర్స్ రన్నింగ్. 4) 6ఐ10 మీటర్స్ షటిల్ రన్. 5) మెడిసిన్ బాల్ పుట్ .6) వర్టికల్ జంప్ 7) ఫ్లెక్సిబులిటీ అండ్ మెడికల్ టెస్ట్. .18 తేదీన ఉదయం 9:30 గంటలకు అడ్డగూడూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పై పోటీలను నిర్వహించబడును. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలతో హాజరు కావలసిందిగా ఆమె తెలియజేశారు. మనీ మరిన్ని వివరాలకు పిడి నరేష్ 917660091989 ఫోన్ లో సంప్రదించగలరు అని ఆమె అన్నారు.

## హలం పట్టి పొలం దున్నగానే రైతు నేస్తం కాలేరు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**జగిత్యాల/పెగడపెల్లి :** రైతులకిచ్చిన హామీలు నెరవేర్చి రైతు సంక్షేమం గురించి ఆలోచించినప్పుడే రైతు నాయకులు అవుతారాని ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు చేతిలోని హలం తీసుకొని పొలం దున్నినట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వగానే రైతు నాయకులు కాలేరని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. గురువారం పెగడపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో రైతు భరోసా ఏడాదికి ఎకరాకు 15వేలు అని నమ్మించి 12 వేలకు కుదించిన ఇప్పటికీ మూడు పంటలకు ఇవ్వలేదని వడ్లకు 500 రూపాయలు బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి

# పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో మాత్రమే చదివా! ఇప్పుడు చూసాను

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని, ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమని అన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యంతో పాటు ,మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్ లోని ఎన్ ఐ టి, ఐఐటి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్ , డిజైనింగ్ ,డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. చేనేత కార్మికులతో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు,ఉత్పత్తి ,కలర్ ,మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను కాపాడిన వారమవుతామని,ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అని అన్నారు.హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమని అన్నారు. నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని చెప్పారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు.

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా త్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అని తెలిపారు.టెస్కో ద్వారా చేనేత మెటీరియల్ సేకరిస్తున్నామని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు.

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని , రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు యాదాద్రి భువనగిరి జిల్లా కు త్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా ,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు .

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లి లో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని , దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయాని కై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనల ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగాలేదని, ఈ సమస్యను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడతారని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లు గానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని ,ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్నవివిధ పథకాల వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యం తో పాటు, జీవన ప్రమాణాలు పెరిగాయని ,త్రిఫ్ట్ పథకం వల్ల తనాకు రెండు లక్షల 15 వేల రూపాయలు వచ్చాయని ,పిల్లల చదువుకు వినియోగించానని,అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . చేనేత రాష్ట్ర నాయకులు తడక రమేష్ మాట్లాడుతూ చేనేత కు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లి లో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని, నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీ ని అరికట్టాలని, పోచంపల్లి లో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు ,ఒక పోచంపల్లి చీర ,దోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా , నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను , ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్ ,ల్యార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు అధికారులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## గేదే ను ఢీ కొట్టిన బైక్

▫ వ్యక్తికి తీవ్ర గాయాలు



**గరిడేపల్లి,జూన్ 12(ప్రజా జ్యోతి):** గేదేను బైక్ ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన కొడిరెక్క రవి (40),కోడిరెక్క వెంకటేష్ (30) లు పని నిమిత్తమై వెలి దండ గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళే క్రమంలో అప్పన్నపేట గ్రామ శివారుకు చేరుకునేసరికి రాత్రి సమయంలో గేదె కనిపించకపోవడంతో తమ బైక్ తో ఢీ కొట్టారు.దీంతో కోడిరెక్క వెంకటేష్ తల కి తీవ్ర గాయాలు కాగా,కోడిరెక్క రవి స్వల్ప గాయాలయ్యాయి.ఇది గమనించిన స్థానికులు వారిరువురిని అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదారాబాద్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## విజయ్ మాల్యా లెక్క సంగతేంటీ

**హైదరాబాద్ :** భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు.విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ.భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను ఈడీ, సీబీఐ, బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి.ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపిఎల్ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో $750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి $1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందులలోకి నెట్టాయి.28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో $2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.